# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం । 1 జూన్ । 2025


## అర్హులైన వారికి పథకాలు అందించాలి

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా మే 31 (నినాదం న్యూస్):** అర్హులైన వారందరికీ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ప్రభుత్వం అందించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఉప్పల్ ఎమ్మార్వో కార్యాలయంలో శనివారం122 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ పారదర్శకం గా చెక్కులు పంపిణీ చేయాలన్నారు, అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు అధికారులుచర్యలు చేపట్టాలని కోరారు. వీటితోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ తులం బంగారు కూడా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ నేత ప్రవీణ్ ముదిరాజ్ పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు ఆహ్వానం



**వనపర్తి ప్రతినిధి, మే 31(నినాదం న్యూస్) :** సిటిజన్ రైట్స్ ఫోరం అధ్యక్షుడు, జర్నలిస్టు డి.రవిప్రసాద్ కూతురు వివాహం జూన్ 5న వనపర్తి జిల్లా కేంద్రం లోని చిట్యాల రోడ్ డిఎస్ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నారు. ఈ వివాహ వేడుకలకు హాజరుకావాలని శనివారం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కే.యం. కిరణ్ కుమార్, మహిళా ఎస్సై ఝాన్సీ వారి సిబ్బందిని బషీర్ బాగ్ లోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పెండ్లి పత్రికను అందించారు. ఈ సందర్భంగా ముందస్తుగా నూతన వధూవరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్టు అడ్వకేట్ ఇస్రంపల్లి సుదర్శన్ పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి కార్యా లయ కార్యదర్శిగా పోన్నమనేని బాలాజీ రావు



**సుల్తానాబాద్, మే 31 (నినాదం న్యూస్):** తెలంగాణ జాగృతి కార్యాలయ కార్యదర్శిగా పో న్నమనేని బాలాజీ రావు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం తెలంగాణ జాగృతి అధ్య క్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట కవిత నియామక ఉత్తర్వులను జారీ చేశారు. సుల్తానాబాద్ మం డలం కోదురుపాక గ్రామానికి చెందిన బాలాజీ రావు 2002 నుండి దాదాపు 17 ఏళ్లుగా బిఆ ర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2001 నుండి 2005 వరకు గ్రామ సర్పంచ్‌గా 2019 నుండి 2024 వరకు సుల్తానాబాద్ మండల ఎంపిపిగా పనిచేశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో నియమించి నందుకు ఎమ్మెల్సీ కవితకు బాలాజీ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ధూమపానం జీవితాలను నాశనం చేస్తుంది

### వైద్య అధికారిని డాక్టర్ రుబీన

**భీమదేవరపల్లి మే 31 (నినాదం న్యూస్):** ప్రపంచ ధూమపాన నిషేధ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో భీమదేవరపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ రూబీనా మాట్లాడుతూ పొగ త్రాగడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించారు. ఆశా కార్యకర్తలు ధూమపానం వల్ల కలిగే శారీరక నష్టాల గురించి పాడిన పాట ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెహమాన్ డాక్టర్ రాజశేఖర్,వంగర ఎస్సై దివ్య ముల్కనూర్ ఏఎస్ఐ సంపత్ ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పోలీస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## వరంగల్ తరిగిన ఎమ్మార్పీఎస్ నాయకులు

### మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం



**భీమదేవరపల్లి మే 31 (నినాదం న్యూస్) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మే 27న భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకుని తిరిగి వస్తున్న ఆయనకు వరంగల్ రైల్వే స్టేషన్లో ఘన స్వాగతం పలికేందుకు మండలంలోని ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల నాయకులు తరలి వెళ్లారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ కు పూలమాలవేసి ఎమ్మార్పీఎస్ నియోజక వర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమం లో మాడుగుల అశోక్, ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాడుగుల పోచయ్య, గొర్రె సదానందం, మాడుగుల తిరుపతి దాట్ల రాజు ఐలపాక స్వామి కొమ్ముల నగేష్ మక్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన తహసిల్దార్ భగవాన్‌రెడ్డి



**దమ్మపేట మే 31(నినాదం న్యూస్):** మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన బి భగవాన్ రెడ్డి శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ పరిధిలో ఉన్న భూ సమస్యల గురించి చర్చించారు. అనంతరం మండల పరిధిలో ఉన్న భూ సమస్యలు పరిస్కార దిశగా పనిచేయాలని మంత్రి తుమ్మల సూచించారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చేవెళ్ళ మే 31(నినాదం న్యూస్) :** మిత్రుని కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం చేశారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 1996నుండి 2001వరకు కలిసి చదువుకున్నారు. ఇటీవల అనారోగ్య సమస్యలతో తోటి మిత్రుడు కె. మారుతి చనిపోయిన విషయం తెలుసుకున్న తోటి మిత్రులు చందాలు వేసుకుని శనివారం కూకట్పల్లిలోని మిత్రుని స్వగృహానికి వెళ్లి అతని కుటుంబ సభ్యులకు 40 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబానికి భరోసాని ఇచ్చారు.

## తల్లిపై తనయుడి దాడి..

### పోలీస్‌స్టేషన్‌లో తండ్రి ఫిర్యాదు

**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణానికి చెందిన వెలిషోజు విష్ణువర్ధన్ (19) అని యువకుడు చదువు మానేసి జులాయిగా తిరుగుతూ డబ్బులు కావాలని ప్రతిరోజు ఇంట్లో గొడవ పడుతున్నాడని ఇందులో భాగంగా శనివారం డబ్బులు కావాలని తల్లి లీల పై దాడి చేయగా ఆమె గాయపడినట్లు యువకుడి తండ్రి భాస్కర చారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణ సీఐ తెలిపారు. ప్రతిరోజు విష్ణువర్ధన్ డబ్బుల కోసం వేధింపులకు గురి చేయడమే కాకుండా శనివారం కన్న తల్లిపై దాడి చేసి విచక్షణ రహితంగా గాయపరచడంతో కేసు నమోదు చేసి కోర్టుకు పంపించగా హుజురాబాద్ మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించినట్లు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## వాకింగ్ ట్రాక్ పనులను ప్రారంభించిన ప్రణవ్..

హుజురాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

నెరవేరనున్న వాకర్స్ చిరకాల కోరిక

ఓట్ల రాజకీయం కోసం దళితులను వాడుకున్నారు

దళిత బంధు నిధులను అడ్డుకున్నది కౌశిక్‌రెడ్డే..

ట్రాక్ పనులను ప్రారంభించిన ప్రణవ్



**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్)** హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని పదవి ఉన్నా లేకపోయినా రాజకీయాల కంటే హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికే విలువ ఇస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని హై స్కూల్ మైదానంలో వాకింగ్ చేసే వాకర్స్ కి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పది లక్షల విలువ చేసే వాకింగ్ ట్రాక్ ,గేట్ పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏళ్ళుగా ఎదురుచూస్తున్న పనులకు మోక్షం లభిస్తుందని,కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మరోసారి రుజువు అయిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి,జిల్లాకు సంబంధించిన మంత్రుల సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని,10నెలల క్రితం ఇక్కడికి వచ్చినప్పుడు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు ప్రారంభించామని,రాజకీయాలకు అతీతంగా హుజురాబాద్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. దళిత ద్రోహి కౌశిక్ రెడ్డి.. ప్రణవ్ దళిత బంధు విషయంలో మొసలి కన్నీరు కారుస్తున్న కౌశిక్ రెడ్డి దళిత ద్రోహి అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. గతంలో చెప్పినట్టుగా చంపినోడే సంతాపం తెలిపినట్టు దళిత బంధు నిధులను అడ్డుకున్నది కౌశిక్ రెడ్డే అని,ఓట్ల కోసం తప్ప దళితుల అభ్యున్నతికి ఏ రోజు పాటు పడలేదని అన్నారు. కౌశిక్ రెడ్డి విషయంలో ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని తను సోషల్ మీడియాలో రీల్స్ చేసుకునే ఎమ్మెల్యే తప్ప ప్రజలు కష్టాలు తీర్చే ఎమ్మెల్యే కాదని అన్నారు. దళితుల పట్ల నిజమైన ప్రేమ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు. దళిత బంధు పథకం విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన్ అవసరం లేదని నిధుల ప్రక్రియ ప్రారంభం ఆయిందని,ఎలాంటి కమీషన్ లకు తావు లేకుండా పకడ్బందీగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం అందజేస్తామని అన్నారు.

**అభివృద్ధి పథకాలే మాకు శ్రీరామ రక్ష..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు లాంటి ప్రభుత్వ పథకాలే మాకు రక్షగా ఉంటాయని ప్రణవ్ అన్నారు. చిల్లర ఆరోపణలు చేసే ముందు నియోజక వర్గంలో ఒక్క ఇల్లు అయినా పేదలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రభుత్వం ప్రవేశ పెట్టే పథకాలు ప్రజలకు అందేలాగ నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, వాకర్స్, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్, హనుమాన్ దేవాలయ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, పార్టీ సీనియర్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ అధ్యక్షులు, మైనారిటీ, సేవాదళ్ సెల్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపరేషన్ కాగార్‌ను నిలిపివేయాలి

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

చేవెళ్ల పట్టణ కేంద్రంలో జన సేవాదళ్ కవాతు ర్యాలీ

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతురావు




**చేవెళ్ల మే 31(నినాదం న్యూస్) :** మావోయిస్టులతో శాంతి చర్చలు జరపి ఆపరేషన్ కాగార్ నిలిపివేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హనుమంతరావు పేరకున్నారు.మే 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు చేవెళ్ల పట్టణంలోని సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో తెలంగాణ రాష్ట్ర జన సేవాదళ్ శిక్షణ శిబిరం ఆరు రోజులపాటు నిర్వహించారు. నేడు జనసేవ దళ్ శిక్షణ శిబిరం ముగింపు సభ సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అధ్యక్షతన మండల కేంద్రంలోని శంకర్పల్లి చౌరస్తాలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు హాజరై మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వము ఆపరేషన్ ఖగార్ ను ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హే మంతరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితుల పైన మైనారిటీల పైన దాడులు పెరిగాయని మతోన్మాదం పేరుతో మతోన్మాద మూకలు చెలరేగిపోతున్నాయని ప్రజలను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదరికం పెరిగిందని నిరుద్యోగం పెరిగిందని ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని రోజు రోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతూ ఉంటే భారతదేశంలో మాత్రం దానికి భిన్నంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయని దీని ద్వారా పరోక్షంగా ప్రజలపై పన్నుల భారం పడుతుందని పెరుగుతున్న అధిక ధరలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి పానుగంటి పర్వతాలు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం ప్రభులింగం టి రామకృష్ణ ఆర్ యాదగిరి జనసేవ దళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్ కో కన్వీనర్ అనిల్ కుమార్ ఇన్స్ టక్ట్ ర్ మురళి మోహన్ కర్ణ కుమార్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ చందు యాదవ్ నాలుగు మండలాల కార్యదర్శిలు ఏం సత్తిరెడ్డి సుధీర్ కే శ్రీనివాస్ నక్క జంగయ్య శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి గండిపేట్ మండల కార్యదర్శి స్వామి ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల మీనాక్షి ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ రైతు సంఘం నాయకులు సుభాన్ రెడ్డి సుధాకర్ గౌడ్ బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు శివ బాబురావు జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**అల్వాల్, మే 31 (నినాదం న్యూస్) :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజ్గిరి ఆంజనేయ స్వామి దేవాలయంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఆంజనేయస్వామి దేవాలయం డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

బ్రిడ్జి పై నుండి వైరా నదిలో పడిన కారు

బతికి బయటపడిన ఒకే కుటుంబ సభ్యులు



**వైరా మే 31 (నినాదం న్యూస్) :** వైరా మండలం స్టేజి పినపాక బ్రిడ్జిపై ఐరన్ లోడు తో లారీ ఎదురుగా కారును డీసీఎం వ్యాన్‌ను డీ కొట్టటంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఐరన్ లోడు లారీతో పాటు కార్ బ్రిడ్జి పైనుంచి కిందకు పల్టీ కొట్టాయి. తల్లాడ వైపు నుంచి వైరా వస్తున్నా కారు డీసీఎం వ్యాన్ ను ఖమ్మం వైపు నుంచి తల్లాడ వైపు వెళ్తున్న ఐరన్ లోడ్ తో వెళ్తున్న లారీ అతివేగంగా ఢీకొట్టడంతో కారుతోపాటు లారీ బ్రిడ్జి పైనుంచి పల్టీ కొట్టాయి. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ తోపాటు కారులో ఉన్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కారులో ప్రయాణిస్తున్న మరో మహిళతో పాటు ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి ప్రమాద సంఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డవారిని అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ఘోర ప్రమాదంలో ప్రమాదం నుంచి గాయాలతో బయటపడటంతో తృటిలో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం కారణంగా ప్రధాన రహదారిపై గంట పాటు వాహనాలు నిలిచిపోయాయి.

## అసాధారణ పరిస్థితి ఎదుర్కొన్న మహిళ

## రాణి అహల్యాభాయ్ హెూల్కర్

మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు అహన్యరాజు




**వనపర్తి ప్రతినిధి, మే 31 (నినాదం న్యూస్) :** ఒక సాధారణ భారతీయ మహిళ అసాధారణ పరిస్థితిలను ఎదురైనప్పుడు తమ ప్రజ్ఞను కనబరుస్తూ వీరనారిగా రాణి అహల్యబాయి కోల్కర్ మారిందని రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు అహన్యరాజు అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ అధ్యక్షతన పుణ్య శ్లోక, లోకమాత రాణి అహల్యబాయి జన్మదినోత్సవం సందర్భంగా మహిళలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహారాష్ట్రలోని చౌండి గ్రామంలో జన్మించిన అహల్య మరాఠా సర్దార్ గండేరావుని వివాహం చేసుకొని 19 ఏళ్లకే యుద్ధంలో భర్త మరణించిన మామ నేర్పిన యుద్ధ విద్యలు రాజనీతి పరిపాలనలో రాటు తేలిందన్నారు. మామ మరణించిన సంవత్సర కాలానికి తన కుమారుడు కూడా మృతి చెందడంతో అహల్యబాయి హెూల్కర్ అందరినీ పోగొట్టుకున్న ధైర్యం కోల్పోకుండా రాజ్య ప్రజలకు నేనున్నానంటూ ఇండోర్ సామ్రాజ రాణిగా బాధ్యతలు స్వీకరించాలని పేర్కొన్నారు. రాణి అహల్యబాయి తన రాజ్యంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ద్వారక, వారణాసి, నాసిక్, గయా, వైద్యనాథ్, కాశి, ద్వారకా, మధుర, ఉజ్జయిని, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్ సోమనాథ్ లోని ప్రముఖ సోమనాథేశ్వర ఆలయాన్ని కూడా పునర్నిర్మించారని గుర్తు చేశారు. కాశీ క్షేత్రంలోని విశ్వనాథుని ఆలయం నిర్మించి హిందూ ధర్మ పునరుద్ధరణ కోసం విశేషమైన కృషి చేసి చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయారని ఆమె వివరించారు. భారతీయ సంస్కృతికి ఆమె చేసిన కృషి గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆమె పేరిట స్త్రీ శక్తి పురస్కారాన్ని నెలకొల్పారని, ఇండోర్ అంతర్జాతీయ విమానాశ్రయా నికి రాణి అహల్యబాయి విమానాశ్రయంగా నామకరణం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, జెడ్పి మాజీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు జ్యోతి రమణ, అలివేలమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ, ఆగుపోగు కుమార్, జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు, బోయల రాము, కల్పన, ప్రవీణ్, సుగురు లక్ష్మి, రాయన్న సాగర్, విజయసాగర్, మధుసూదన్ రెడ్డి, కొమ్ము శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం పరిధిలో శాంతి కమిటీ సమావేశం



**పటాన్ చెరు మే 31 (నినాదం న్యూస్) :** బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ ఎం. రవీందర్ రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా బొల్లారం మున్సిపల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఎం.రవీందర్ రెడ్డి పలు సూచనలు చేసారు.ఎలాంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకోవాలన్నారు. బక్రీద్ పండుగను శాంతియుతంగా మరియు నిబంధనలకు అనుగుణంగా జరుపుకోవా లని, పండుగను జరుపుకునేటప్పుడు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలను చేయరాదని సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పూర్తి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బొల్లారం మాజీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి మాట్లాడుతూ.... పండగలను సామరస్యంగా జరుపుకోవాలన్నారు. మత సామరస్యం లేకుండా అందరు కలిసి మెలిసి చేసుకోవాలని కోరారు. అలాగే హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని అన్నారు. ఒకరికొకరు మద్దత్తు తెలుపుకుంటూ పండుగను జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఐ లు దశరథ, కృష్ణ రెడ్డి,రాజు గౌడ్, పోలీస్ సిబ్బంది,బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామల ప్రజలు, కుల మతాలకు సంబంధం లేకుండా అన్ని మతాల ప్రజలు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన ఏఎంసికి ఆత్మీయ వీడ్కోలు



రిటైర్మెంట్ తర్వాత రావాల్సిన బెనిఫిట్స్ సంబంధించిన పత్రమును అందచేసిన డిసి శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్లు శాంతి, శ్రీనివాసరెడ్డి, సబిత, అనిల్ కిషోర్

**అల్వాల్, మే 31 (నినాదం న్యూస్) :** పదవి విరమణ చేసిన అల్వాల్ ఏఎంసీ నరసింహా రెడ్డి 41 సంవత్సరములు అలుపెరుగని విధి నిర్వ హణ లో వివిధ హెూదాలలో విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన నరసింహ రెడ్డి ఆత్మీయ వీడ్కోలు సభను అల్వాల్ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి. కార్పొరేటర్లు శాంతి శ్రీనివాసరెడ్డి, రాజ్ జితేంద్ర నాథ్, సబితా అనిల్‌కిషోర్ హాజరైనారు. అందరూ అంకితభావంతో చేసిన విధి నిర్వహణను కొనియా డారు. సౌమ్యుడు మితభాషి అయినటువంటి ఏఎంసీని శేష జీవితము ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో కొనసాగాలని ముక్తకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు శ్రేయోభిలాషులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. సురేందర్ రెడ్డి, మల్లికార్జున్, వెంకటేష్, సూపరిండెంట్ స్వామి, నారాయణ, మదన్మోహన్, సాయి, హార్టికల్చర్ అధికారిని పాల్గొన్నారు.